క్లుప్తంగా

నేడు మంత్రి పర్యటన

చేవెళ్ల/శంకర్‌పల్లి: మండల పరిధిలోని విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి పర్యటించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు పి.ప్రభాకర్, శంకర్‌పల్లి పీఏసీఎస్ చైర్మన్ బద్దం శశిధర్‌రెడ్డి చెప్పారు. మండల పరిధిలోని అల్లావాడలో ఉదయం 11గంటలకు అల్లవాడ స్టేజీ వద్ద, న్యాలట గ్రామంలో అంబేడ్కర్ విగ్రహాలు, కొత్తపల్లి గ్రామంలో మహాత్మాజ్యోతిరావు పూలే, స్వామి వివేకానంద విగ్రహావిష్కరణలు, బస్‌స్టాండ్‌వ అంగన్‌వాడీ కేంద్రాల ప్రారంభోత్సవం కార్యక్రమాలు ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలలో ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి పాల్గొంటారని చెప్పారు. బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఉపాధి కూలి రూ.600 చెల్లించాలి

సీపీఐ మండల కార్యదర్శి వెంకటేశ్

కొందుర్గు: ఉపాధి హామీ కూలీలకు రోజుకు రూ.600 చెల్లించాలని సీపీఐ జిల్లేడ్ చౌదరిగూడ మండల కార్యదర్శి వెంకటేశ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామంలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలతో మాట్లాడి వారి ఇబ్బందులు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్ మాట్లాడుతూ.. కూలీలకు సరైన వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కూలీలకు సకాలంలో బిల్లులు ఇవ్వకుండా వారిని అప్పులపాలు చేస్తున్నారని విమర్శించారు. బిల్లులు ఎప్పటికప్పుడు చెల్లించాలన్నారు. పని ప్రదేశంలో కూలీలు వేసవితాపం నుంచి సేద తీరేందుకు టెంట్లు ఏర్పాట్లు చేయాలన్నారు.

జాతీయ పురస్కార గ్రహీతకు సన్మానం



కీర్తిని సన్మానిస్తున్న పీఆర్టీయూ నాయకులు

కొందుర్గు: జిల్లేడ్ చౌదరిగూడ మండలం పీర్జాపూర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు కీర్తి కూచిపూడి నృత్యంలో మహానంది జాతీయ పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమెను మంగళవారం ఇంద్రానగర్ ఉన్నత పాఠశాలలో పీఆర్టీయూ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం పలువురు సంఘం నాయకులు మాట్లాడుతూ.. కీర్తి భవిష్యత్‌లో మరిన్ని పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు నర్సింలు, జగన్, శ్రీనివాసు, వెంకట్‌రావు, లక్ష్మయ్య, నిర్మల, కృష్ణవేణి, ప్రకాశం, రాజ్‌కుమార్, యాదయ్య, సురేశ్, నవీన్, వీరేశ్, శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌ల సహకారంతో బస్ పాసులు

ఇన్‌చార్జి ఎంపీడీఓ రవిచంద్రకుమార్ రెడ్డి



దివ్యాంగులకు బస్ పాసులను అందజేస్తున్న రవిచంద్రకుమార్ రెడ్డి

కేశంపేట: రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు ఉచితంగా అందిస్తున్న బస్ పాసులను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌చార్జి ఎంపీడీఓ రవిచంద్రకుమార్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని అల్వాల, కొత్తపేట గ్రామాల్లోని దివ్యాంగులకు ఆర్టీసీ అధికారులు మంగళవారం ఉచిత బస్ పాసులు అందజేశారు. కొత్తపేట గ్రామంలో ఇంచార్జీ ఎంపీడీఓ రవిచంద్రకుమార్‌రెడ్డి పాల్గొని అర్హులైన దివ్యాంగులకు వాటిని అందజేశారు. అనంతరం అయన మాట్లాడుతూ... వికలాంగుల ధృవపత్రం ఉన్న ప్రతీ ఒక్కరు బస్సు పాసులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. బస్సుపాసుల ప్రాసెసింగ్ చార్జీలను అల్వాలలో 11 మందికి, కొత్తపేటలో 35 మందికి సర్పంచ్‌లు శ్రీలత, నవీన్‌కుమార్‌లు చెల్లించారు. ఈ కార్యక్రమలో కొత్తపేట ఎంపీటీసీ సభ్యుడు మల్లేశ్ యాదవ్, శ్రీనివాస్, జమాల్‌ఖాన్, నరేశ్ యాదవ్, ధన్‌రాజ్‌రెడ్డి, జగన్‌రెడ్డి, యాదయ్యగౌడ్ పాల్గొన్నారు.

వెల్జాల్‌లో వైద్య శిబిరం

382 మందికి పరీక్షలు

తలకొండపల్లి: మండల పరిధిలోని వెల్జాల్‌లో మంగళవారం ఉప్పల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఎంపీపీ నిర్మల, ఎంపీటీసీ అంబాజీ, ఉపసర్పంచ్ అజీజ్‌తో కలిసి శిబిరాన్ని ప్రారంభించారు. కాగా శిబిరంలో 382 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ రవికుమార్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసమూర్తి, రిటైర్డ్ టీచర్ రామచంద్రరావు, మాజీ ఉప సర్పంచ్ నర్సింహ, నాయకులు.. వెంకట్‌రెడ్డి, అశోక్‌గుప్తా, రాజు, రవీందర్, రాములు, మల్లేశ్, బుచ్చిబాబు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.



షాద్‌నగర్ రూరల్: జయంత్యుత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



మొయినాబాద్: ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాలె యాదయ్య తదితరులు



షాద్‌నగర్ రూరల్: నివాళి అర్పిస్తున్న వీర్లపల్లి శంకర్, నాయకులు

ఉద్యమాల మార్గదర్శి పూలే

- ఘనంగా జయంత్యుత్సవాలు
- విగ్రహాలు, చిత్రపటాలకు నేతల నివాళి

భారత దేశ గొప్ప తత్వవేత్త మహాత్మా జ్యోతిరావు పూలే. మనదేశంలో సామాజిక విప్లవానికి పునాదులు వేసిన విప్లవకారుడు. విద్యావేత్త, సంఘసంస్కర్త. పూలే ఆయన సతీమణి సావిత్రీబాయి పూలే ఇద్దరూ సమాజకోసమే పని చేసి.. బానిస సంకెళ్లను తెంచి బతుకు బాటను చూపిన మహనీయులు. మంగళవారం ఆయన జయంతి సందర్భంగా చేవెళ్ల, షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలో పూలే విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. – చేవెళ్ల, షాద్‌నగర్ జోన్ బృందం



కొత్తూరు: నివాళి అర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య తదితరులు



చేవెళ్ల: నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు



షాద్‌నగర్ రూరల్: ఎంఆర్‌సీ ఆవరణలో..



కేశంపేట: ఎంపీడీఓ కార్యాలయంలో తాండ్ర విశాలరెడ్డి



కొందుర్గు: చౌదరిగూడలో



నందిగామ: పూలే చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నేతలు



చేవెళ్ల: బీజేపీ ఆధ్వర్యంలో..



షాబాద్: బొబ్బిలిగామలో..



షాబాద్: అఖిలపక్ష నాయకుల నివాళి



శంకర్‌పల్లి: పూలే విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

గెలుపే ధ్యేయంగా పనిచేద్దాం

- చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేద్దాం
- పార్టీ సమన్వయ కమిటీ నియోజకవర్గ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి



మాట్లాడుతున్న సత్యనారాయణరెడ్డి

చేవెళ్ల: వచ్చే ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ నియోజకవర్గ చైర్మన్ చింపుల సత్యనారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం పార్టీ మండల అధ్యక్షుడు అలంపల్లి వీరేందర్‌రెడ్డి అధ్యక్షతన పార్టీ ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ ఎగురవేసేందుకు ప్రతీ నాయకుడు, కార్యకర్త సైనికుడిలా పనిచేయాలన్నారు. అన్ని గ్రామాల్లో పూర్తిస్థాయి కమిటీలు ఏర్పాటు చేసి మండలంలోని ఎంపీటీసీ సభ్యుడి పరిధిలోని ఉన్న గ్రామాలకు ఒకరికి బాధ్యత అప్పగించామన్నారు. ఆ ఎంపీటీసీ సభ్యుడు కమిటీల ఏర్పాటుతో పాటుగా పార్టీకోసం పనిచేసే నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుని సమష్టి నిర్ణయాలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర కమయిటీ ఇచ్చిన హాత్ సే హాత్ కార్యక్రమాన్ని ఇంటింటికి తీసుకుపోవాలన్నారు. పార్టీ టికెట్ కేటాయింపు విషయంలోనే స్థానికులకే అవకాశం కల్పించాలని అధిష్టానాన్ని కోరామన్నారు. ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య చిన్నపాటి గొడవ చోటుచేసుకుంది. యూత్ కాంగ్రెస్‌కు ఎవరూ సహకరించడం లేదని.. తమకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదన్నారు. నాయకులు ఇరువురికీ నచ్చజెప్పారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తల సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ సమావేశంలో టీపీసీసీ నాయకులు మధుసూదన్‌రెడ్డి, నియోజకవర్గ నాయకులు సున్నపు వసంతం, పామెన బీంభరత్, షాబాద్ దర్శన్, పడాల వెంకటస్వామి, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ డి.వెంకట్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, ఉదయ్‌మోహన్‌రెడ్డి, నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు గుడిపల్లి పెంటారెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుండాల రాములు, ఓబీసీ సెల్ నాయకుడు సూర్యపేట శ్రీనివాస్, మైనార్టీ నాయకుడు వాజీద్ తదితరులు పాల్గొన్నారు.

బైరాగిగూడ ఉప సర్పంచ్‌పై అవిశ్వాసం



ఆర్డీఓ సూరజ్‌కుమార్‌కు నోటీసు అందజేస్తున్న వార్డు సభ్యులు

కందుకూరు: బైరాగిగూడ ఉప సర్పంచ్ పి.వెంకటేశ్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని కోరుతూ వార్డు సభ్యులు మంగళవారం ఆర్డీఓ సూరజ్‌కుమార్‌కు నోటీసు అందించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు నరేందర్, పరమేశ్వరి, అనిత, మౌనిక, మైసయ్య మాట్లాడుతూ...ఉప సర్పంచ్ ఏకపక్ష నిర్ణయాలు, భూకబ్జాలు, ఒంటెద్దు పోకడలతో విసిగిపోయి అవిశ్వాస తీర్మానానికి నోటీసులు అందించామన్నారు.

విద్యాభివృద్ధికి దాతలు సహకరించండి

తండ్రి జ్ఞాపకార్థం విద్యార్థులకు స్టేషనరీ అందజేసిన ఉపాధ్యాయుడు అశోక్



ప్యాడ్‌లు అందజేస్తున్న అశోక్

శంకర్‌పల్లి: పేదల విద్యాభివృద్ధికి దాతలు సహకరించాలని కొండకల్ తండా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు అశోక్ అన్నారు. మంగళవారం ఆయన తన తండ్రి జ్ఞాపకార్థం మండల పరిధిలోని వాల్మీకి ఫౌండేషన్ విద్యార్థులకు, కొండకల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్టేషనరీ అందజేశారు. విద్యార్థులు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతీ విద్యార్థి ఉన్నత చదవులు అభ్యసించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో కొండకల్ వార్డు సభ్యురాలు తులసి, ఎస్ఎంసీ చైర్మన్ సేవ్య, వైస్ చైర్మన్ కవిత, సభ్యులు గోపాల్, శివాజీ, మోహన్, కిషన్, రాథోడ్ లక్ష్మణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన పది పరీక్షలు

కేశంపేట: మండల పరిధిలో మూడు పరీక్ష కేంద్రాల్లో పదవ తరగతి పరీక్షలు మంగళవారంతో ప్రశాంతగా ముగిసాయి. మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్, కేశంపేట జెడ్పీహెచ్ఎస్, వశిష్ట విద్యాలయాల్లో పదోతరగతి పరీక్షలను నిర్వహించారు. ఆయా కేంద్రాల్లో పరిధిలో 620మంది విద్యార్థులకు గాను 616 మంది పరీక్షలకు హాజరయ్యారని ఎంఈఓ మనోహర్ తెలిపారు.

మైనార్టీల అభ్యున్నతే లక్ష్యం

ఎమ్మెల్యే అంజయ్యయాదవ్



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తదితరులు

కొందుర్గు: ముస్లింలు నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు ఆచరించి రంజాన్ వేడుకలు నిర్వహించుకుంటారని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జామ మజీద్‌లో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం ముస్లిం మైనార్టీల అభ్యున్నతి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజేశ్ పటేల్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, ఉప సర్పంచ్ రాజారమేశ్ రెడ్డి, నాయకులు యాదయ్య, రామకృష్ణ, మతీన్, ఎయాపాషా తదితరులు పాల్గొన్నారు.

బడుగుల సంక్షేమానికి కేంద్రం ప్రాధాన్యం



బీజేపీ నేతలతో సమావేశమైన డాక్టర్ విజయకుమార్, శ్రీవర్ధన్‌రెడ్డి

బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ డాక్టర్ విజయకుమార్

షాద్‌నగర్‌రూరల్: బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ డాక్టర్ టంగుటూరి విజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని మొగిలిగిద్ద గ్రామంలో బీజేపీ శక్తి కేంద్ర సహ ఇన్‌చార్జి గిరి ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వంపై బీఆర్ఎస్ ప్రభుత్వం బురద జల్లే ప్రయత్నం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలన్నారు. అనంతరం పార్టీ సీనియర్ నేత శ్రీవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను గడప గడపకు వివరించాలని సూచించారు. పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేసేందుకు ప్రణాళికలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కక్కునూరి వెంకటేష్‌గుప్తా, మండల అధ్యక్షుడు వెంకటేశ్ యాదవ్, నాయకులు సుధాకర్, భరత్‌కుమార్, నర్సింలు, అంజయ్య, శేఖర్, భాస్కర్, శివశంకర్, నర్సింహ, శ్రవణ్, సురేశ్‌బాబు, శివకుమార్, మహేశ్, రాఘవేందర్, ప్రశాంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య తెలంగాణ సాధనకే 'కంటి వెలుగు'

జెడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్



నందిగామ: కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఈట గణేశ్



శంకర్‌పల్లి: కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ రాములు

నందిగామ: ఆరోగ్య తెలంగాణ సాధనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందని జెడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేశ్ అన్నారు. మండల పరిధిలోని మోత్కులగూడలో మంగళవారం కంటి వెలుగు శిబిరాన్ని ఏర్పాటు చేశారు. సర్పంచ్ వాణరాసి ఎల్లమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని గణేశ్ ప్రారంభించారు. అనంతరం అయన మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరి ఆరోగ్యం మెరుగు పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. కంటి సమస్యతో ఇబ్బందులు పడకూడదనే ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడ లేని పథకాలను తెలంగాణలో అమలు చేస్తున్నారన్నారు. ఈ పథకంతో గ్రామీణ ప్రాంత ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షురాలు కాట్న లత, ఉప సర్పంచ్ శివ కుమార్, నాయకులు కాట్న శ్రీశైలం, రమేశ్, నర్సింహులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్ మున్సిపాలిటీలో..

షాద్‌నగర్: కంటి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్ అగ్గనూరు విశాల అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డులో కంటి వెలుగు శిబిరాన్ని కౌన్సిలర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కైలాష్‌నాథ్, ప్రవీణ్, ముఖేష్, మల్లికార్జున్, సునీల్, కడియాల శివయ్య పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

శంకర్‌పల్లి: కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మాసానిగూడ సర్పంచ్ రాములు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మాసానిగూడ గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సంద్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. 18 ఏళ్లు నిండిన వారంతా తప్పక కంటి పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శేఖర్, ఉపాధ్యాయుడు రవికాంత్‌రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ జంగయ్య, ఐకేపీ సీసీ శైలజ, వీఓఏ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ప్రయోజనం

మొయినాబాద్‌రూరల్: అంధత్వ నివారణకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్‌ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రాఘవ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మండల పరిధిలలోని బాకారంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి సమస్యలున్న వారికి కంటి అద్దాలు, మందులు పంపిణీ చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వినయ్‌కుమార్, ఏఎన్ఎం అపర్ణ, భారతి, ఆశవర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



మొయినాబాద్‌రూరల్: బాకారంలో మాట్లాడుతున్న సర్పంచ్ రాఘవరెడ్డి



షాద్‌నగర్: శిబిరాన్ని ప్రారంభిస్తున్న కౌన్సిలర్ విశాల

దాతల సహకారం మరువలేనిది

బీజేపీ మండల అధ్యక్షుడు నర్సింహయాదవ్



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

కేశంపేట: వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు దాతలు ముందుకు రావడం సంతోషమని బీజేపీ మండల అధ్యక్షుడు నర్సింహయాదవ్ అన్నారు. మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పల్లె పద్మమ్మ, వెంకటయ్యల జ్ఞాపకార్థం పల్లె ఆనంద్‌కుమార్, బాలీశ్వర్లు మండల కేంద్రంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని మంగళవారం నర్సింహయాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి నర్సింహ, పల్లె ఆనంద్‌కుమార్ అన్న అభిమాన సంఘం నాయకుడు సంతోష్ కుమార్ గుప్తా, నరేందర్‌రెడ్డి, భక్తవత్సల్, పాండురంగారెడ్డి, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.